RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 114 పేజీలు - 06 వెల - 02/- మంగళవారం 18 మార్చి 2025



### తెలంగాణ ప్రతినిధుల లేఖలకు

# ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడీ అనుమతి

**అక్షర వేదం/తిరుమల, మార్చి 17:** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్

వివరాలు 2లో



# రూ.6 వేల కోట్లతో

# ‘రాజీవ్ యువ వికాసం’

☛శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రూ.6 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ‘రాజీవ్ యువ వికాసం’ కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన ‘రాజీవ్ యువ వికాసం’ కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి

వివరాలు 2లో




### బీసీ బిల్లు దేశానికే

# రోల్ మోడల్

# తెలుగు వర్సిటీకి

# సురవరం ప్రతాపరెడ్డి పేరు

☛బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ

☛చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు

☛కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ

వివరాలు 2లో

# ఉగ్రవాదంపై

# ఉమ్మడి పోరు

☛భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి17:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజి లాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా

వివరాలు 2లో

### తెలంగాణలో పిచ్చోడి చేతిలో

# రాయిలా పాలన

☛మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..

☛మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు

☛రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం

☛రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైక్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. ‘కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు’ అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు

వివరాలు 2లో




### డీ లిమిటేషన్‌పై

# ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం



### ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం

# లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం

వివరాలు 2లో

### నాలుగు రోజుల్లో పెరగనున్న

# ఎండల తీవ్రత



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే

వివరాలు 2లో

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో పాల్గొన్నారు. న్యూజి లాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజి లాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశం సించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకరాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి శాసనసభ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరారు. తెలంగాణ శాసనసభలో ప్రాతినిథ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ నాయకుల బృందంతో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రధానమంత్రి కలుద్దామని ఈ రెండు బిల్లులపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనపై అన్ని ప్రతిపక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు బిల్లులపై కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండిగాంధీభవన్‌లాకాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. 'నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలన్నారు. పారదర్శకంగా ఉండాలి, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించ వచ్చన్నారు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

- అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

- సీసీ కెమెరాల పుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీపుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యాబలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 17:** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్‌కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీలిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాళ్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ-ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.



## నూతన డివిజన్ మీడియా ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవానికి మంత్రి

**అక్షర వేదం/మంథని:** మంథని డివిజన్ మీడియ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నీ ఆహ్వానించడానికి హైదారాబాద్ కి వెళ్ళి ప్రారంభోత్సవానికి పిలవడం జరిగింది ఇక నుండి నాలుగు మండలాల రిపోర్టర్స్ సమస్యల దృష్ట్యా పరిగణనలోకి తీసుకుని మంథని, రామగిరి, ముత్తరం, ఖామన్ పూర్. మండల రిపోర్టర్స్ అందరు కలసి ఈ డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం గురించి ఈ పత్రిక

## శ్రీ మహాలక్ష్మి దేవాలయం హుండీల లెక్కింపు



**అక్షర వేదం/మంథని :** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయం హుండీల లెక్కింపు మంగళవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడుతుందని ఆలయ నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. భక్త జనులందరూ ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సమాచారాన్ని దేవాలయ నోటీసు బోర్డుపై,మంథని పురపాలక సంఘం, తాసిల్దార్ తదితరులకు అందించామని తెలిపారు.

## తల్లిదండ్రుల చేతుల మీదుగా యూనిటీ పాన్ షాప్‌ను ప్రారంభించిన యువకుడు



**బచ్చన్నపేట మార్చి 17(అక్షరవేదం):-**బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఎదురుగా యూనిటీ పాన్ షాప్ ను అల్వాల రాజేష్ తన తల్లిదండ్రుల చేతుల మీదగా ఓపెన్ చేయించాడు తల్లిదండ్రుల కంటే గొప్ప దేవులు ఇవ్వలేదు లేరని అందుకోసమే వారి చేతన మీదగా రిబ్బిన కట్టింగ్ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని జీవితంలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకోవాలని, ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, ఆల్వాల కనకయ్య సుశీల, గుడ్ల మనోహర్, సిరిపాటి రాందాస్, అల్వాల నవీన్, రాజు, బబ్బులు, కోడూరు వెంకటేష్, బాలరాజు, అలవాల సిద్ధులు, శ్రీకాంత్, కర్రే అజయ్, గుడ్ల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రారంభం

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి:మార్చి 17:** మేడిపల్లి మండల విద్యాధికారి నూతన కార్యాలయాన్ని సోమవారం ఎంఈఓ జి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓను మండల పిఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు ఇ.వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎ. అనిల్ కుమార్, పెద్ది దామోదర్ లు శాలువాతో సత్కరించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యా సంస్థలు, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండేందుకు సౌకర్యం గా ఉంటుందన్నారు.




## ఎంపీ డీకే అరుణ ఇంట్లో ఎంక్వైరీ స్పీడప్

● ఆగంతకుడి చొరబాటుపై దర్యాప్తు ముమ్మరం



**అక్షర వేదం/గద్వాల్ :** విచారణలో భాగంగా ఎంపీ డీకే అరుణ ఇంటికి డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి, విచారణ అధికారులుఎంపీ డీకే అరుణ నివాసంలో ఆగంతకుడు తిరిగిన ఏరియాను పరిశీలించిన డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి, సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులుఎంపీ. డి అరుణాతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న పోలీసు అధికారులుఆగంతకుడు ఎంటర్ అయిన ప్రదేశం, బయటకు వెళ్లిన ప్రాంతాలను పరిశీలించిన అధికారులు3 బృందాలతో విచారణ ఈ ఘటనపై సీఐ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు బృందాలు ఏర్పాటుఎంపీ డీకే అరుణ ఇంటి సీసీ ఫుటేజ్, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరంఆగంతకుడు ఎక్కడి నుంచి ఎంటర్ అయ్యాడన్న కోణంలో పోలీసుల దర్యాప్తు రోడ్ నెంబర్ 45 నుంచి ఎంటర్ అయినట్లు నిర్ధారించిన పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తున్న సీపీ, డీసీపీ, ఏసీపీ ఇతర పోలీసు అదికారులు

## గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటయ్య యాదవ్ కుమారులు పర్వతాలు యాదవ్ ,రాఘవేంద్ర యాదవ్ నూతనగృహాలు నిర్మించుకున్నందుకు నూతన గృహప్రవేశం,సత్యనారాయణ స్వామి వ్రతము లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నూతనగృహాలు నిర్మించుకున్నందుకు పర్వతాలు యాదవ్, రాఘవేంద్ర యాదవ్ కు చిన్నా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి , భాస్కర్ ,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా డైరీ ఆవిష్కరణ

● వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా యూనియన్ సభ్యులను అభినందించిన సిఐ గోవింద్ రెడ్డి





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,మార్చి:** 17 వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (WJI) డైరీని మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల సమస్యలను ఇబ్బందులను పరిష్కరిఓచేందుకు ఒక చక్కని వేదికగా డబ్ల్యూ జే ఐ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనియన్ లో ఉన్న జర్నలిస్టులు సైతం ఐకమత్యంగా నిలిచి ఒకరికొకరు అండగా నిలవాలని, వారికి ఎటువంటి సహకారం అవసరమున్న తాము చేయూతను అందిస్తామని భరోసా ఇచ్చారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా యూనియన్ సభ్యులను అభినందించి డైరీలను అందజేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావును కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు డైరీ ని అందజేశారు. యూనియన్ సభ్యులను అభినందించిన కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుజెఐ అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రతినిధులు వెంకన్న,నందీశ్వర్, చందు, శంకరాచారి, వేద ప్రకాష్, రమేష్, కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి.!

**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా, తాజా మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తఫా పాల్గొని మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తూ, ముస్లిం సోదరుల కుటుంబాల వివాహా కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు షాదీ ఖానా నిర్మాణాలకు 2కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు అభిద్, యాసిన్, సత్తార్, మహమ్మద్, గఫూర్, యాకూబ్, ఫజల్, నజీమ్, అమిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ రాష్ట్ర కమిటీ ప్రణాళిక



**అక్షర వేదం/జయశంకర్:** భూపాలపల్లి జిల్లా విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని నిన్న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను,1 ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ప్రారంభం.2 మార్చ్ 31 న హైదరాబాద్ లో జరగబోయే కార్యకర్తల సమావేశం BC,SC,ST రైట్ మరియు రాజ్యాధికార సాధన జె ఎ సి3 మా భూమి రథయాత్ర కార్యక్రమానికి ఫండ్ సేకరించడం.పై తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పూర్తి స్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని విజయవంతం చేయాలని తీర్మానించడం జరిగింది. భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యధర్శిలు కండె రవి, మంద రమేష్ కోశాధికాలు శీలపాక నాగరాజు, బొజ్జపెల్లి మహార్షి, ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకృష్ణ,వివిధ మండలాల నాయకులు కోరల్లా శ్యామ్, కుర్రీ స్వామినాథన్, పుల్ల అశోక్, నేరెళ్ళ రమేష్, మట్టే వాడ కుమార్, రత్న రమేష్, నద్దునూరి రాజ్ కుమార్, మంతెన రవీందర్, పింగిలి వంశీ, పింగళి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## గౌతమి స్వర్ణ నంద పురస్కారం



**అక్షర వేదం/మంథని :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎక్లాస్ పూర్ ప్రధానోపాధ్యాయుడు బోనాల రవీందర్ కు గౌతమీ స్వర్ణ నంది పురస్కారం 2025 ప్రధానం హైదరాబాద్ చిక్కడపల్లిలోని ప్రతిష్టాత్మకమైన త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్లో జాతీయ స్థాయి ఉగాది- 2025 పురస్కారాన్ని మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనాల రవీందర్ కు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన కారణంగా గౌతమీ స్వర్ణ నంది పురస్కారం -2025 అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కె ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ మరియు విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ వారు సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులను సాదరంగా సన్మాన సత్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని ఉపాధ్యాయులందరూ అవార్డు పొందిన బోనాల రవీందర్ ని అభినందించారు.

## గోదారినదికి కెసిఆర్ పునరుజ్జీవం పోస్తే... ఏడారిని చేసిన రెవంత్ సర్కార్

● వేలాది మత్స్యకారుల కడుపు కొట్టిన కాంగ్రెస్ పార్టీ... గోదారి కన్నీటీ గోసను కేసీఆర్ కి విన్నవించేందుకు గోదావరిఖని టూ ఎర్రవెల్లి పాదయాత్ర చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 17:** గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి పునరుజ్జీవం పోస్తే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులు, మత్స్యకారులు ప్రజలను అరిగొస పెడుతూ, ఉపాధి లేకుండా చేశారని, గోదావరినదిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిపడుతున్న గొస, రైతులు ప్రజలు ఉత్సకారులు ఎదుర్కొంటున్న బాధలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కో ఆర్డినేటర్ బోడ్డు రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరి గొస మహ పాదయాత్రను మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ప్రారంభించగా, మాజీ జడ్పి పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, రఘువిర్ సింగ్ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి మహా పాదయాత్ర కొనసాగనుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, మాజీ జడ్పీటీసి అముల నారాయణ, కౌశిక హరి, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణవేణి, ముదాం శ్రీనివాస్, నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, జె.వి రాజు, రాకం వేణు, చల్లా రవీందర్ రెడ్డి, వడ్డెపల్లి శంకర్, కౌటం బాబు, కుదుదుల శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్, జక్కుల తిరుపతి, మేడి సదానందం, బండారి ప్రవీణ్, ఆర్నపల్లి శ్రీనివాస్, కోల్లూరి సతీష్, ఎడివెల్లి శ్రీనివాస్, ధరణి రాజేష్, ధర్మాజి కృష్ణ, గంగధరి రాములు, కొల సంతోష్, ఇంజపురి నవీన్, సారయ్య నాయక్, చింతకింది సంపత్, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, ముల్లల కోమురయ్య, మధు, ఉప్పు రాజ్ కుమార్, బోబ్బలి సతీష్, పిల్లి రమేష్, మామిడాల ప్రభాకర్, బుర్ర వెంకన్న, రామారాజు, కిరన్ జీ, ముద్దసాని సంధ్యారెడ్డి, ఆవునూరి వెంకటేష్, అతారోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో 153వ ర్యాంకు సాధించిన అన్వేష్ రెడ్డి



**అక్షర వేదం/మంథని :** మంథని పట్టణానికి చెందిన పెంద్రి అన్వేష్ రెడ్డి గ్రూప్ 2 లో రాష్ట్రవ్యాప్తంగా 153 వ ర్యాంకు సాధించాడు. మంథనిలోని పెంజేరుకట్టలోని పెంద్రి ప్రభాకర్ రెడ్డి సుజాత ల కుమారుడు అన్వేష్ రెడ్డి ఇంతకుముందు సివిల్స్ లో ఆరుసార్లు ప్రయత్నించినప్పటికీ ప్రిలిమ్స్ లో రెండుసార్లు అర్హత పొంది మెయిన్స్ లో సాధించలేకపోయాడు. అన్వేష్ రెడ్డి పదవ తరగతి వరకు మంథనిలోని మేరీ మీడియా ట్రిక్స్ స్కూల్లో విద్యను అభ్యసించి ఇంటర్ హైదరాబాదులోని నారాయణ కాలేజీలో పూర్తి చేశాడు. అనంతరం తమిళనాడులోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి గ్రూప్ 2 పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా 153 వ ర్యాంకు సాధించాడు. గ్రూప్ వన్ సాధించాలనే లక్ష్యంతో ప్రయత్నిస్తున్నట్లు అన్వేష్ రెడ్డి పేర్కొన్నాడు.

# జీడికే ఓసిపి5లో సింగరేణి సంబరాలు..!

● ఉద్యోగులను అభినందించిన ఏరియా జిఎం డి లలిత్ కుమార్



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 17: రామగుండం1 ఏరియాకు గుండెకాయ అయిన జీడీకే ఓసిపి5 ఉపరితల గని 2024-25 సంవత్సరానికి 36లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 15 రోజుల ముందే సాధించినందుకు సోమవారం ఆర్జీ1 ఏరియా జిఎం లలిత్ కుమార్ జిడికే ఓసి5 ఉపరితల గని అధికారులను, యునియన్ నాయకులను, సూపర్ వైజర్లు, ఉద్యోగులను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిఎం మాట్లాడుతూ.. గత నెల సింగరేణి చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మిక చైతన్య యాత్ర స్ఫూర్తిలో ఉద్యోగులకు ఉత్పత్తి ఉత్పధాకత పై అవగాహన కల్పించటం ద్వారా అందరు కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేసి జిడికే ఓసి.5 ఉపరితల గని కి నిర్దేశించిన 36లక్షల టన్నుల లక్ష్యానికి గాను 36.19 లక్షల టన్నులు ఉత్పత్తి సాదించి 106 శాతం ను 15 రోజుల ముందే సాదించటం జరిగిందని జిఎం తెలిపారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులను, యునియన్ నాయకులను, సూపర్ వైజర్లు మరియు ఉద్యోగులను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్పూర్తితో మును ముందు కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో కలిసి కట్టుగా పని చేసి మనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని తెలిపారు. ఈ సందర్బంగా ఓసి 5 ఉద్యోగులకు స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె చంద్రశేఖర్, సేఫ్టి అధికారి పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ రమేష్, సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ అనిల్ గబలే, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ప్రభుదాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో షీటీమ్ ప్రతినిధుల అవగాహనా కార్యక్రమం



అక్షర వేదం/పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో షీ టీమ్ ప్రతినిధుల ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సురక్షితత,స్వీయరక్షణ నైపుణ్యాలు,లైంగిక వేధింపులు,సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించబడింది. షీ టీమ్ సభ్యులు మెడికల్, పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు, సురక్షితమైన సోషల్ మీడియా వినియోగం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రాక్టికల్ సూచనలు అందించారు. మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, 181, 100, దిశ యాప్ వంటి సేవల గురించి వివరించారు. అనంతరం సఖి కేంద్రం ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థినులకు రక్షణ, భద్రత కోసం ప్రభుత్వం ద్వారా లభించే పలు రకాల సేవలను వివరించారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను, అపరిచిత నెంబర్ల నుండి వచ్చే కాల్స్,వాట్సప్ లో వచ్చే లింక్ ల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు విద్యార్థినుల్లో నైతికతను పెంపొందించడంతో పాటు భయంలేని వాతావరణాన్ని అందిస్తాయి" అని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థినులు హాజరై,ప్రశ్నలు అడిగి, ఆత్మరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం పొందారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్, రమేష్ బాబు,సదానందం,రాజ్ కుమార్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీపై చర్యలు తీసుకోవాలి

● లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్



హైదరాబాద్, మార్చి 17 (అక్షర వేదం) : ఒక వర్గానికే కొమ్ముకాస్తూ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ రెడ్డిపై విచారణ జరిపించి ప్రభుత్వం అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ డిమాండ్ చేశారు. పోలీసు గృహ నిర్మాణ సంస్థలో జరుగుతున్న అన్యాయాలపై సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందులో భాగంగానే ఓ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన డిఈ ఎలక్ట్రికల్ పై కక్షగట్టి బదిలీ చేశారని ఆరోపించారు. తక్షణమే అతనికి ఎలక్ట్రికల్ డ్యూటీ తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హుడైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పక్కనపెట్టి తన చుట్టమైన జూనియర్ తులసి రెడ్డికి సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ పోస్ట్ కేటాయించారని అన్నారు. ఆంధ్రలో రిటైర్డ్ అయిన ఆర్.సీ కుమార్ అనే ఉద్యోగిని ఇక్కడ ఫైనాన్స్ అడ్వైజర్ గా ఔట్సోర్సింగ్ కింద నియమించి రూ.2.50 లక్షల జీతం ఇస్తున్నారని ఆరోపించారు. రూ.50, 60 వేలకే పని చేసే తెలంగాణ వాళ్ళు ఉన్నప్పటికీ అతనికి ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. అతన్ని విధుల్లోంచి తొలిగించి , తెలంగాణ వాళ్ళని ఈ పోస్ట్ కు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న ఇతనిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అతని జీతం మొత్తం రికవరీ చేయాలన్నారు. అలాగే ఆంధ్రకు చెందిన రిటైర్డ్ మహిళా ఉద్యోగికి లీగల్ అడ్వైజర్ ఉద్యోగం ఇచ్చి రూ.1.50 లక్షల జీతం ఇస్తున్నారన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా స్వాధీనం చైర్మన్ ఛాంబర్ ను ఎండీ తిరిగి అప్పజెప్పాలన్నారు. ప్రస్తుతం తులసి రెడ్డి కొనసాగుతున్న ఐదు పోస్టులను తొలగించి ఒక పోస్టుకే పరిమితం చేయాలన్నారు. ఎస్టీ మహిళ ఉద్యోగిణి కక్ష కట్టి రేంజ్ డివిజన్ కు ట్రాన్స్ఫర్ చేశారని... మరల ఆమెను తిరిగి హెడ్ ఆఫీస్ కు తీసుకురావాలని కోరారు. సీనియార్టీ కమిటీ రిపోర్టు రాకుండా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించకపోతే రాష్ట్రంలో ఉన్న అన్ని బంజారా సంఘాలు ఏకమై పెద్దెత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# బోడుప్పల్లో కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలు

● నత్తి మైసయ్య ఆధ్వర్యంలో కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలు

● కాన్సిరాం స్ఫూర్తితో "బహుజన" రాజ్యాధికారం సాధించాలి

● పార్టీలకతీతంగా దళిత,బహుజనులు ఏకం కావాలి



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి మేడిపల్లి బోడుప్పల్ మార్చి 17: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కన్షీరామ్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సిరాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూదేశ జనాభాలో కేవలం 15 శాతం ఉన్నవాళ్లు మాత్రమే దేశాన్ని పరిపాలిస్తున్నారని,85% ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీలు అన్ని రంగాల వెనుకబడుతున్నారని, బహుజన రాజ్యాధికారం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆకాంక్షలను,ఆశయాలను నెరవేర్చినందుకు బహుజన సమాజ్ పార్టీని స్థాపించిన మహనీయుడు కాన్సిరాం అని నేటి యువత కాన్సిరాం జీవితాన్ని పూర్తిగా తీసుకొని ఎస్సీ,ఎస్టీ,బీసీ వంటి బడుగు బలహీన వర్గాలు ఏకమై భోజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,గరుగుల బోడుప్పల్ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మైసగళ్ల శివ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిన్నిమిగళ శ్రీకాంత్,అంబేద్కర్ ఆశయ సాధన సభ్యులు బెక్కం శివ, ఏ రాజేష్,యేసు రాజు,కంచి సతీష్ గడ్డం రాజు,సవరపు బయన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బీసీలు ఋణపడి ఉంటారు

● టిపిసిసి ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్



హైదరాబాద్, మార్చి 17 (అక్షర వేదం) : దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణనను చేపట్టి బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ నుంచే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో కీలక బిల్లులను బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశ పెట్టడం హర్షణీయం అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కేంద్రం 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించి బిజెపికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కాగా ఈ బిల్లులకు సభలో ఆమోదం లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు నిజంగా హ్యాపీగా ఫీల్ అవుతాయన్నారు. స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు అందినప్పుడు సంతోష పడతాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. నిరుద్యోగులకు యువ వికాసం పేరుతో రూ.3 లక్షలు అందజేయడం హర్షనీయమన్నారు.

# మల్లన్న స్వామి జాతర మహోత్స వాలలో పాల్గొన్న రెబ్బటి రాజశే ఖర్ యాదవ్



అక్షర వేదం/కోరుట్ల మార్చి 17: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో యాదవుల కుల దైవమై న మల్లన్న స్వామి జాతర యాదవ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించడం జరిగింది ఆదివారం రోజున యాదవులు ప్రతి ఇంటి నుం డి బోనాలు తీసి మల్లన్న స్వామికి సమర్పించారు సోమవారం రోజున నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజ శేఖర్ యాదవ్ పాల్గొని కులదైవం అయిన మల్లన్న స్వామిని దర్శించుకొని కుల బంధువులందరిని చల్లగా చూడాలనిమల్లన్నస్వామిని వేడుకోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్ర మంలో మండల నాయకులు రె బ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీ నివాస్ యాదవ్,రెబ్బస్ సాగర్ యాదవ్,ధనవేన వంశీ, ముక్కెర రాజేశ్వర్, గట్టు సాగర్,రాము యా దవ్ మరియు యాదవ సంగ స భ్యులు మరియు యూత్ స భ్యులు పాల్గొనడం జరిగింది.

# అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు సీఎం పరామర్శ..

● త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 17 (అక్షర వేదం) : ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరామర్శించారు. బంజారాహిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వంశీకృష్ణను ముఖ్యమంత్రి పరామర్శించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

# అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



అక్షర వేదం/కోరుట్ల మార్చి 17: ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జ యంతి జరగనున్న సందర్భంగాపట్టణంలోని ఆ రు అంబేద్కర్ విగ్ర హాలకు కలర్లు వే యించాలని సోమవారం మున్సిపల్ క మిషనర్ టి మోహన్ కు కోరుట్ల నియో జకవర్గ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు బర్ల సాయన్న,ఉపాధ్యక్షులు బాల్క శంకర్రా వు,బడే లక్ష్మణ్ లు వినతి పత్రం అం దించారు.

# మెట్ పల్లి అయ్యప్ప దేవాలయం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మెట్టుపల్లి అయ్యప్ప దేవాలయం. మెట్టుపల్లి.

అక్షర వేదం/కోరుట్ల మార్చి 17: అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్య క్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఆశీస్సులతోనూతన కార్యా నిర్వాహక అధ్యక్షులుగా గంగుల వివేక్, నూతన అధ్యక్షులుగా దోమ్మటి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా అంకం భరత్ కుమార్,కార్యదర్శిగా ఉజాగిరి శ్రీనివా స్ ,సహాయ కార్యదర్శిగా చిల మంతుల శివ,కోశాధికారిగా బండారిమారుతి, కార్యవర్గ సభ్యులు బుర్ర ప్రసాద్ గౌడ్, డాక్టర్ లక్ష్మ ణ్ ,వాల్కోట్ నరేష్, శివ,శ్రీ నివాస్,నత్తి నరసయ్య, చేపూరి రాము, దేవనపల్లి గణేష్ ,నారోజు కిరణ్,చెట్లపల్లి దేవేందర్ గౌడ్ ,మణిదీప్,పుల్ల చిన్నయ్య గౌడ్ ,బి.శరత్ రావు ప్రత్యేక ఆహ్వానితు లు మంత్రి అంజయ్య గురుస్వామి,కోట బుచ్చి గంగాధర్,కూన గోవర్ధన్,కొమి రెడ్డి తిరుపతిరెడ్డి, మహాజన్ నర్సింలు ఏకగ్రీ వంగా ఎన్నికైనారు వీరిని మాజీఎమ్మెల్యే విద్యాసాగర్ రావుఅభినందించారు. త మను ఎన్నికకు స హకరించిన వ్యవస్థా పక అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు కి కృత జ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ ట్రాక్టర్ పట్టివేత



అక్షర వేదం/కోరుట్ల మార్చి 17: ఎలాంటి అనుమతులు లేకుం డా అక్రమ ఇసుక రవాణా చేయు చున్న ఒక లారీ మరియు ఒక ట్రాక్టర్ ను మెట్ పల్లి పో లీసులు మరియు రెవెన్యూ సిబ్బంది క లిసి లారీని జగిత్యాల వైపు నుండి మెట్ పల్లి వచ్చుచుం డగా మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద ఒక ఇసుక ట్రాక్టర్ జగ్గసా గర్ నుండి వచ్చుచుండగా జగ్గా సాగర్ శివారు లో ట్రాక్టర్ను పోలీసులు రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టు కొని తదుపరి చర్య నిమిత్తం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా రెవెన్యూ ఆర్ ఐ ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కు మార్ అక్రమంగా తరలిస్తున్న లారీ ఓనర్ డ్రైవరు మరియు ట్రాక్టర్ ఓనర్లపై కే సు నమోదు చేసి తదుపరి చర్య నిమి త్తం మండల రెవెన్యూ అధికారికి మరి యు లారీ ఓనర్ డ్రైవర్ను ట్రా క్టర్ ఓనర్ డ్రైవర్లను కోర్టుకు పంపినట్లు సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు

# అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా

అక్షర వేదం/మంథని: మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలంలోని వజినిపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ కి అనారోగ్య కారణ రీత్యా వైద్య చికిత్సకు సంబంధించి 2,00,000ఎల్ వోసి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 2 లక్షలు మంజూరు చేయించిన మంత్రి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రెండు లక్షల రూ.లు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..



అక్షర వేదం



# క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**• భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన రాచకొండ సి పి సుధీర్ బాబు • ప్రారంభం కానున్న ఐపిఎల్-2025 క్రికెట్ • మార్చి 23 నుండి మే 21 వరకు ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో తొమ్మిది ఐపిఎల్ మ్యాచ్‌ల నిర్వహణ**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, మార్చి 17:** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న 18వ ఎడిషన్ టాటా ఐపీఎల్ 2025 క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో డీసీపీలు, ఏసిపిలు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉప్పల్ స్టేడియం అధికారులు మరియు సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ, పోలీసు ఉన్నతాధికారులు ఐపిఎల్ ప్రతినిధులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

**• మాదిగ రాజ్యాధికార పోరాట సమితి అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు**



**హైదరాబాద్, మార్చి 17 (అక్షర వేదం) :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుని ప్రవేశ పెట్టాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో మాదిగలకి శుభవార్త కాంగ్రెస్ ప్రభుత్వం వినిపిస్తుందని, తెలంగాణలో ఉన్న మాదిగలంతా లక్షల కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అనుకూలమని ఈ సమావేశంలోనే న్యాయం చేస్తారని తాము సంపూర్ణంగా విశ్వసిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టంతోపాటు వెంటనే రానున్న జాబు నోటిఫికేషన్ అమలు జరగాలని, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాలలో ఈ నోటిఫికేషన్లలో మాదిగలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. మాదిగలకు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నతమైన స్థాయి పదవులు లేవని ప్రభుత్వానికి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కలెక్టర్ మాదిగ, ఒక్క ఎస్పీ మాదిగ, ఆరోగ్య రంగంలో ఒక్క డిఎంహెచ్వో మాదిగ, జడ్పీ సీఈవోలో మాదిగ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుని చట్టం చేస్తూనే త్వరలో మాదిగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, మాదిగ ఉద్యమకారులకే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కోటేశ్వరరావు, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.ఉపేందర్, హైదరాబాద్ జిల్లా మెడికల్ ల్యాబ్ అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్, యువసేన నాయకులు కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం



**అక్షర వేదం/ వనపర్తి :** ప్రతాప్ రెడ్డి గొప్ప సాహితీవేత్తవనపర్తి తొలి ఎమ్మెల్యే కూడా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలుగు యూనివర్సిటీకి గొప్ప సాహితీవేత్త, వనపర్తి నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టడం హర్షణీయం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన " ఆంధ్రుల సాంఘిక చరిత్ర " అనే గొప్ప గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రధానం చేసిందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను జాగృత పర్చిన గొప్ప సంపాదకులు సురవరం ప్రతాప్ రెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు.తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టాలన్న వనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక అసెంబ్లీ తీర్మాణంతో నెరవేరిందని చిన్నారెడ్డి గారు అన్నారు.లితెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర కేబినెట్ కు, అసెంబ్లీ సభ్యులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# మల్లు స్వరాజ్యం కాలనీ సమస్యలు పరిష్కరించండి



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 17:** గోదావరిఖని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలు గత 2సం"లుగా మల్లుస్వరాజ్యం కాలనీ (గంగానగర్) లో ఉన్న ప్రభుత్వ స్థలంలో పేదలు నిర్మించుకున్న సంస్థకు ఇంటి నంబర్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కరెంటు, మంచినీరు, రోడ్లు, డ్రైనేజ్ తదితర సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ పథకం అమలు చేసి 5లక్షల రూపాయలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్(సిపిఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు కాలనీవాసులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి వై యాకయ్య పట్టణ కమిటీ కార్యదర్శి మహేశ్వరి నాయకులు సారయ్య, కాలనీవాసులు సృజన, కృష్ణకుమారి, సులోచన, పద్మ, అరుణ జ్యోతి, రజిత, సరిత, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు ఇఫ్తార్ విందులతో సరి పెట్టుకోవాలా?

**• ఇఫ్తార్ విందులకు మురిసిపోకండి, హక్కుల కోసం పోరాడండి":మొహమ్మద్ ముజాహిద్**




**అక్షర వేదం/కోరుట్ల మార్చి 17:** ఇఫ్తార్ విందులకే పరిమితం కా కండి ముస్లింలు తమ హక్కుల కో సం పోరాడాలి అని యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మ ద్ ముజాహిద్ అన్నారు.ముస్లింల కోసం ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటా యిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హా మీ ఇచ్చింది.అయితే కేవలం 3,00 3 కోట్లు మాత్రమే కేటాయించడం తోపాటుఅందులోనూ ఒక్క వెయ్యి కోట్లు కూడా మైనార్టీలపై ఖర్చు చే యలేదు.16 నెలలు గడిచినా మై నారిటీల కోసం చేసిందేమీ లేదు. ఒ క్క మైనారిటీ లోన్ కూడా ఇప్పటివ రకు మంజూరు చేయలేదు. మాట లకే పరిమితమై ముస్లింల అభివృ ద్ధి కోసం చర్యలు తీసుకోవడం లే దు అని ముజాహిద్ తీవ్రంగా విమ ర్శించారు.ప్రతి ఏడాది ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏ ర్పాటు చేస్తోందని కానీ అసలు సమస్యలు పరిష్కరించకుండా ముస్లింలను తాత్కాలికంగా ము రిపిస్తోందని ఆయన ఆగ్రహం వ్య క్తం చేశారు.ఇది మన బిక్ష కాదు హ క్కు క్యాబినెట్‌లో ముస్లింలకు ప్రా తినిధ్యం ఇవ్వాలని మంత్రి పద విని కేటాయించాలని డిమాండ్ చే యండి అని ముజాహిద్ పిలుపు నిచ్చారు.ముస్లింలు విద్య, ఉద్యోగాలు,రాజకీయ ప్రాతినిధ్యం కోసం సమగ్రంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందులతోనే సరిపెట్టుకునే పరిస్థితిని తప్పుడు రాజకీయ వ్యూహంగా ముస్లింలు అర్థం చేసు కోవాలి అని ఆయన హెచ్చరించారు.

# రిజర్వేషన్ల చట్టబద్ధతకు రాజకీయాలకు అతీతంగా పోరాడాలి...

**• పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 17 (అక్షర వేదం) :** బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అందుకు నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే వరకు విశ్రమించేది లేదని శాసనసభ వేదికగా స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన సభలో ప్రతిపాదించిన రెండు వేర్వేరు బిల్లులపై ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల నాయకులందరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని చెప్పారు. అందుకు ప్రధాన ప్రతిక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో పాటు అందరం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళదామని అన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా ప్రధాని మోదీని కలవడానికి ప్రయత్నిద్దామని చెబుతూ, అందుకు సంబంధించి వారి అపాయింట్ మెంట్ కోరుతూ లేఖ రాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ప్రధానమంత్రితో పాటు లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిసి అన్ని విషయాలు వివరించి పార్లమెంట్ లో ఈ అంశాన్ని చర్చించడంతో పాటు సహకరించాలని కోరుదామని అన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లుకు మద్దతుగా రాజకీయాలకు అతీతంగా, సిద్ధాంతాలకు అతీతంగా జెండాలు, ఎజెండాలకు అతీతంగా బలహీన వర్గాలకు అండగా ఏకాభిప్రాయంతో నిలబడ్డాయని ఒక సందేశాన్ని పంపించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. శాస్త్రీయ పద్ధతిలో బీసీల గణాంకాలు తేల్చకుండా రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని సుప్రీంకోర్టు చెబుతున్నందున, దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో పారదర్శకంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేను చేసి లెక్కలు తేల్చిందని వివరించారు. బీసీ కులగణన విషయంలో 4 ఫిబ్రవరి 2024 మంత్రి మండలి తీర్మానంతో ప్రారంభించి సరిగ్గా ఏడాది పూర్తయ్యేలోగా తిరిగి 4 ఫిబ్రవరి 2025న శాసన సభలో తీర్మానం ఆమోదించే వరకు జరిగిన ప్రక్రియను ముఖ్యమంత్రి వివరించారు. అందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డేగా నిర్వహించుకోవాలని శాసనసభ ఆమోదించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే తేల్చిన లెక్క నూటికి నూరు శాతం కరెక్ట్, ఈ సర్వే ప్రకారం బలహీనవర్గాలు 56 శాతం ఉన్నట్టు తేలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. ఇప్పుడు బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా చట్టబద్ధత కల్పిస్తున్నాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు విశ్రమించేది లేదని అన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు..




**అక్షర వేదం/ కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి17:** కరీంనగర్ జిల్లా: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ నిధులచే ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పీఎంశ్రీ కింద 22 పాఠశాలలు ఎంపిక అయ్యాయని అందులో చిన్న మూల్కనూరు పాఠశాల ఒకటని గుర్తు చేశారు. పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రీ ప్రైమరీ మరియు 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాధికారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పావని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియ బసిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భవాని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, లావణ్య,సిఆర్పి శ్రీవాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భీంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు...





**అక్షర వేదం/కమలాపూర్,మార్చ్17:** హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం భీమ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జవ్వాజి కుమార్ మాజీ వార్డు మెంబర్లు తాళ్లపల్లి గణేష్ ఎలగం రవి రహమతుల్లా రఫీ గుంపుల జైపాల్ తో సహా 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు రాష్ట్రంలో కాంగ్రెస్ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినామని మాజీ సర్పంచి జవ్వాజీ కుమార్ తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వాసాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్ గౌడ్ పుల్లూరి శ్రీనివాసరావు పోడేటి బిక్షపతి కేత్తే రవి మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి పైసా శరత్ తోట శంకర్ కుక్కల ఓదేలు తాజుద్దీన్ కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ సీతారాముల కళ్యాణం కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**అక్షర వేదం/జగిత్యాల, మర్చి 17:** శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యం లో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆహ్వాన కరపత్రికను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. మాజీ మున్సిపల్ చైర్మన్ పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మన్ పద్మశాలి సేవా సంఘం బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అక్షర వేదం/రామడుగు, మార్చి 17 :** రామడుగు మండలంలోని గుండి జిల్లా పరిషత్ పాఠశాల 2004-05 పదవతరగతివిద్యార్థులుపాఠశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరుగా ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న ఆ రోజులు జ్ఞాపకాలను తలుచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కర్ర వెంకటరాం రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత కలవడం సంతోషంగా ఉందన్నారు పూర్వ విద్యార్థులు అందరు వీలయినంతవరకు సమాజ శ్రేయస్సు గురించి ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు విద్యార్థులు వారి వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈకార్యక్రమంలో ZPHS గుండి HM భగవంతయ్య పూర్వ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీధర్ సురేష్ అబ్దుల్ నబీ రమేష్ సుజాత వకుల స్రవంతి తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ గృహ కల్పలో చెత్త డంప్ యార్డు?

- పట్టించుకోని అధికారులు
- దురువాసనతో కాలనీ ప్రజల అవస్థలు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 17:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయి గూడ మున్సపాలిటీ లోని 1,2,3 వార్డులోని మరియూ ఇతర ప్రదేశాలనుండి సేకరించిన చేత్తను గతకొంత కాలంగా రాజీవ్ గృహకల్పలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్సు ప్రాంగణంలో డుంపు చేస్తున్నారు దానివలన కాలనిలో నివాసం ఉంటున్న ప్రజలకు,అలాగే పూట గడువడం కోసం రోజువారి పనులకు పోయే కార్మికులు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో దుర్వాన భరించలేకపోతున్నారు చిన్న పిల్లలు అనరగ్యానికి గురౌచున్నారు, 10,000 ల జనాభా ఉన్న ఈ రాజీవ్ గృహ కల్ప కాలనీ పైన మున్సిపాలిటీ వారికీ చిన్నచూపు ఎందుకు, మళ్ళీ ఓట్ల సమయానికే తీయటి మాటలతో మా వద్దకు వస్తారా లీడర్లు అప్పటివరకు మా అవసరాలు మీకు పట్టవా అని కాలనీ ప్రలు అడుగుచున్నారు.

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కల్యాణ తలంబ్రాలు

- నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



**అక్షర వేదం/నర్సంపేట మర్చి 17:** నర్సంపేట ఆర్టీసి టీజీఎస్ డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యుటివ్ నరేందర్ మరియు కార్గో ఏజెంట్స్ వద్ద 151/-రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763,9704991357నంబర్లను సప్రదించగలరు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసిన మైనారిటీ నాయకులు



**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 17:** హనంకొండ కాంగ్రెస్ పార్టీ హనంకొండ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజీజ్ మీర్జా బైగ్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బాకీ కాంగ్రెస్ నాయకుడు రెహమత్ సోదరుడు జుబైర్ సాహబ్, ఖుద్దూస్ సోదరుడు కాజిపేట్ కాంగ్రెస్ నాయకుడు ఎం.ఎ.షబ్బర్ (తబ్బు) జనరల్ సెక్రటరీ ఎండి బిలాల్, ముఖ్యమైన మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి సోమేశ్వరరావు భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 17:** వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపెల్లి సోమేశ్వర రావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ఆరూరి వెంట పార్టీ నేతలు, నాయకులు ఉన్నారు.



# బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు....

- పెంచుతూ శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టినప్పటి నుండి ఆమోదం పొందే వరకు తనదైన శైలిలో వ్యవహరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షర వేదం/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపక్ష పార్టీలను సైతం మెప్పించారు. సభ ప్రారంభం అయినప్పటి నుండి బిల్లు ఆమోదం పొందే వరకు ఎప్పటికప్పుడు ప్రతిపక్ష నేతలు సైతం బిల్లుకు ముక్తకంఠంతో బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపేలా కీలక పాత్ర పోషించారు. ఈరోజు బిల్లు సభలోకి వస్తుందని తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీ ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సంయుక్తంగా కలిసి బిల్లును ఆమోదించుకునేల ప్రతిపక్ష పార్టీలను మెప్పించి ఒప్పించేలా కృషి చేశారు. అటు బిఆర్ఎస్ , బీజేపీ , ఎంఐఎం , సీపీఐ నేతలను బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. శాసన సభలో ఇటీవల జరిగిన ఏ చర్చలో అయినా అధికార ప్రతిపక్షాల మధ్య సంవాదం జరిగినప్పటికీ.. చారిత్రాత్మక బీసీ బిల్లులో మాత్రం రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వడం లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భూమిక పోషించారు. సభలో ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రసంగిస్తున్న సమయంలో సబ్జెక్టు ట్రాక్ తప్పుతున్నప్పుడు స్వయంగా ఇతర అంశాల పై ,అందులో బీసీ అంశాలు కామారెడ్డి డిక్లరేషన్ లాంటి అంశాలు వచ్చిన వాటిని తరువాత చర్చించుకుందామని ఇప్పుడు కేవలం బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా బీసీ ల రిజర్వేషన్ల పెంపు బిల్లు మాత్రమే మాట్లాడాలని వారిని రిక్వెస్ట్ చేశారు. కొన్ని సందర్భాల్లో వారిని బ్రతిమిలాడినా మాటలు కూడా కలిచివేసాయి. స్వయంగా



డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క సైతం మంత్రి పొన్నం ప్రభాకర్ ని కొనియాడారు. శాసన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్లు పై ప్రతిపక్ష నేతలను రిక్వెస్ట్ చేసినప్పుడు బిల్లును ఆమోదించాలని అయన మాటలు బదేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సైతం మంత్రి పొన్నం మాటలను కొనియాడారు.శాసన సభలో తన చిరకాల స్వప్నం సమ సంగ్రామ పరిషత్ నుండి పోరాడుతూ ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదే బీసీ రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేశారు.బిల్లు ఆమోదం పొందిన చెమర్చిన కళ్లతో బీసీ ఎమ్మెల్యేలతో మిఠాయిలు పంచుతూ బిల్లు ఆమోదం పొందడం పట్ల శుభాకాంక్షలు చెప్పుకున్నారు.బీసీ లకు స్థానిక సంస్థల్లో,



విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చారిత్రాత్మక బిల్లుకు శాసన ఆమోదం తెలపడంతో రేపు ఉదయం 9:00 గంటలకు శాసన సభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి సహచర మంత్రులకు ప్రతిపక్ష పార్టీల అయినా బిఆర్ఎస్, బీజేపీ , ఎంఐఎం , సిపిఐ పార్టీల నేతలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య బీసీ ఎమ్మెల్యేలు కలిసి ధన్యవాదాలు తెలపనున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్ గూడా జైల్లో పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి
- ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా.దాసోజు శ్రవణ్
- బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

**అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17:** ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్ గా మాట్లాడుకుంటున్నారు 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు



పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్ కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా ? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి తనివి యాదవ్ లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది రేవతి, తన్వియాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం .. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్ పూర్ లో రేవంత్ రెడ్డి చెప్పిండు రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి

# పూర్వ విద్యార్థిని, ఒంటరి మహిళకి ఆర్థిక సహాయం అందజేత




**అక్షర వేదం/పరకాల, మార్చి 17:** ప్రధానోపాధ్యాయులు రేవూరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో.. జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు, తనతో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. భాష బోయిన జ్యోతి ఆర్థిక పరిస్థితులు బాగా లేనందువలన నిరుపేద ఒంటరి మహిళకు చేయూత అందించాలనే.. తలంపుతో పూర్వ విద్యార్థులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులైన రేవూరి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులైన కే భద్రయ్య, భాస్కర్ రావు, రవికుమార్, కలకొండ వెంకటేశ్వర్లు, రమేష్, సాధిక్ భాష, ఉపాధ్యా యునులైన శోభా కలిసి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. అలాగే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులందరూ కలిసి తమ సహాయ సహకారాలను తోటి విద్యార్థిని విద్యార్థులకు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు.

# డీలిమిటేషన్ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు



**అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17:** అఖిలపక్ష సమావేశ నిర్వహణపై ప్రభుత్వానికి తగిన స్పష్టత లేదు.కాంగ్రెస్ పార్టీకి డీలిమిటేషన్ అంశంలో ఏ వైఖరి ఉన్నదో వారికే తెలియదు. దేశంలో అందరికంటే ముందు డీలిమిటేషన్ వల్ల తెలంగాణకి, దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టాల గురించి మాట్లాడింది మా పార్టీనే. డీఎంకే పార్టీ కన్నా ముందే, చాలా కాలంగా మేము డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టంపై జాతీయ వేదికలపై మాట్లాడుతున్నాం. దేశ ప్రయోజనాల కోసం పాటుపడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ విధానం నష్టం కలిగిస్తుందని మేము చెప్తూ వస్తున్నాం. డీలిమిటేషన్ వల్ల రాష్ట్రానికి కలిగే నష్టాలను కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా తెలియజేస్తాం. డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పైన పోరాడుతాం. డీలిమిటేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదు, కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దీనిపై స్పష్టత ఉందా? తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు డీలిమిటేషన్ విషయంలో ఏ బాధ్యత ఉందో వారు సమాధానం చెప్పాలి. 22న చెన్నైలో జరగనున్న డీఎంకే సమావేశానికి హాజరవుతాము. ఈ సమావేశానికి పార్టీ తరఫున నేను హాజరై, మా పార్టీ విధానాన్ని బలంగా వినిపిస్తాను.